శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## డాక్టర్ సతీష్ రెడ్డిని కలిసిన కేంద్ర మంత్రి



**నెల్లూరు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి డిఆర్‌డిఏ మాజీ చైర్మన్ ప్రస్తుత ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ అయిన డాక్టర్ జి. సతీష్‌రెడ్డిని కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు శాఖ సహాయక మంత్రి శ్రీనివాస వర్మ మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ సతీష్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి పలు విషయాలపై చర్చించారు.

## మాదకద్రవ్యాలతో బతికుండగానే సమాధి



**నెల్లూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నెల్లూరు టౌన్ సబ్ డివిజన్, సెబ్, మహిళా పోలీస్ సిబ్బంది నెల్లూరు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద ర్యాలీని అడిషనల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య ప్రారంభించారు. ఈ ర్యాలీ కెవిఆర్ పెట్రోల్ బంక్ మీదుగా ఆర్టీసి బస్టాండ్ వరకు, తిరిగి పోలీసు గ్రౌండ్‌కు ప్లకార్డులతో కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి అదనపు ఎస్పి సౌజన్య మాట్లాడుతూ విచ్చలవిడి తనానికి అలవాటు పడి మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న యువత మేల్కొని వారి జీవితాలను చక్క దిద్దుకోకపోతే అదే మాదక ద్రవ్యాలకు బలైపోతారని, మత్తు వదలకపోతే బ్రతుకులు నాశనం అవుతాయని ఎట్టి పిరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్లరాదని ప్రజలకు, యువతకు సూచనలు, రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో జిల్లా అంతట మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను ప్రజలలో, యువతను చైతన్యం పరిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని కోట్లు గడిద్దామని ఎవరైన భ్రమపడి అమాక యువకులు, విద్యార్థులను ప్రలోభపెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ ప్రధానంగా నేరుగా మెదుడుపైగన, కేంద్రనాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతాయని, వీటిని వాడే కొద్ది శరీరంలోని ఇతర వ్యవస్థ, జీర్ణ వ్యవస్థలు బాగా దెబ్బతిని చివరకు అకాల మరణాలకు కూడా కారణం అవుతాయని తెలియజేశారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండా, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించి ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్తాయని సూచించారు. రక్తనాళాలు కకుంచించుకుపోవడం, రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడటం, జ్ఞాపకశక్తి క్షీణించడం, ఏకాగ్రత లోపించడం, పక్షపాతం రావడం, తదితర దుష్పరిణాలు తలెత్తి జీవితమే నాశనమయ్యే ప్రమాదముంటుందని సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (క్రైం) ఏవిఆర్ ప్రసాద్, అడిషనల్ ఎస్పి (ఎఆర్) శ్రీనివాస రావు, టౌన్ డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్స్, కళాశాల విద్యార్థులు, మహిళా పోలీసులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటస్వామి నాయుడు మృతి బాధాకరం : వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు మృతి పార్టీకి తీరనిలోటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆయన మృతి కలచివేసిందన్నారు. కిలారి వెంకటస్వామి నాయుడు ఆకస్మిక మరణంపై వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరులో కరుడుగట్టిన టిడిపి నాయకుల్లో ఆయన ఒకరిని, పార్టీ అభ్యున్నతికి కష్టపడి పనిచేశారని అన్నారు. 2014 నుంచి 2019 టిడిపి ప్రభుత్వంలో గ్రంథాలయ చైర్మన్‌గా గ్రంఘాలయాల అభివృద్ధి కోసం శ్రమించారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బిర్లాకు ఎంపి వేమిరెడ్డి అభినందనలు



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** 18వ లోక్ సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. లోక్ సభ స్పీకర్ ఎన్నిక బుధవారం ఉదయం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలో లోక్ సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. ఓం బిర్లా వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లోని స్పీకర్ చాంబర్‌లో ఓం బిర్లాను కలిసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి అభినందనలు తెలియజేశారు. ఎంతో అనుభవం ఉన్న ఓంబిర్లా స్పీకర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. సభ సజావుగా, సమర్ధవంతంగా నడిపేందుకు తప్పకుండా ఆయన కృషి చేస్తారని ఆకాంక్షించారు.

## మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు



**నెల్లూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త** జల్సాలకి, చెడు వ్యసనాలకు అలవాటు పడి నెల్లూరు నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను నెల్లూరు సిపిఎస్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు బోగోలు మండలం కప్పరాలతిప్పకు చెందిన పిట్ల భానుప్రకాష్, గోగుల గోమ్స్, గుంజం హనుమాన్ ముగ్గురు మారుతాలలు ఉపయోగించి బైకులను మాయం చేయడంలో ఆరితేరిన వారు. జిల్లాకుచెందిన కావలితో పాటు ఒంగోలు చీరాల, కనిగిరి ప్రాంతాల్లో చోరికీ గురైన మోటార్ సైకిళ్ల కేసులపై దృష్టి సారించిన సిసిఎస్ పోలీసులు గతంలో పలు నేరాలకు పాల్పడిన ముగ్గురు నిందితులపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో ఈసిఎస్‌డిఎస్‌పి వి. రామకృష్ణ, కావలి డిఎస్పి రమణల పర్యవేక్షణలో సిసిఎస్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ కోటేశ్వర రావు, సాంబశివరావు, కావలి వన్ టౌన్ సిఐ రాజేష్ వారి సిబ్బంది ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుం డి సుమారు రూ 15 లక్షల విలువచేసే 21 మోటారు సైకిల్‌లను స్వాధీనం చేసు కున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ అంబేద్కర్, హెడ్ కానిస్టేబుళ్ళు గిరి ధర్, బి. సుబ్రమణ్యం, షేక్ షఫీ ఉల్లా ఖాన్, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, ఈ రవీంద్ర, పి. సాయి ఆనంద్, కరీముల్లా, జి. ప్రభాకర్, మహబూబ్ భాషా, విజయ్, శివకృష్ణ, అశోక్ కుమార్, పి. సురేష్, ఎస్పి రివార్డులతో సత్కరించారు.



## శేషవాహనంపైన కోటేశ్వరస్వామి



**సంగం జూన్ 27 ప్రభాతవార్త :** సంగం మండలం దువ్వూరు గ్రామంలో కోటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని గజమాలల తో సుగంద పరిమళ పుష్పాలతో అలంకరిం చారు. గ్రామోత్సవంలో ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా

# బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు ప్రతిష్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ



**నెల్లూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త** ప్రపంచ ప్రఖ్యాతగాంచిన బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. జూలై నెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించనున్న రొట్టెల పండుగకు సంబంధించి న ఏర్పాట్లపై దర్గా ప్రాంగణంలో బుధవారం మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ దర్గా అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, రొట్టెల పండుగకు వచేనచ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. పారిశుధ్యం స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న రోజుల్లో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో దర్గా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామన్నారు. రొట్టెల పండుగ కోసం వచ్చే భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి దర్గా సమీపంలో మరుగుదొడ్ల నిర్మాణం, ఘాట్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం మొదలైన మౌలిక వసతులు కల్పించా మన్నారు. 2015 నుండి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, 2014లో కేవలం 4 లక్షల మంది భక్తులు వస్తే అది 2017 కి 20లక్షలకు చేరు కుందని గుర్తు చేశారు. కృష్ణ, గోదావరి పుష్క రాలకు గతంలో తాను సమన్వయకర్తగా వ్యవహరించానని, అప్పటి అనుభవాల దృష్టిలో పట్టుకుని నెల్లూరు బారాషహీద్ దర్గా, స్వర్ణాల చెరువు మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. టెండర్ల ద్వారా దర్గాకు వస్తున్న ఆదాయాన్ని దర్గా అభివృద్ధికి ఇచ్చేలా ఆర్థిక శాఖ అదికారులతో సంప్రదింపులు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు వందలు సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన పవిత్రమైన దర్గాకు దేశ విదేశాల నుండి భక్తులు కులమతాలకు అతీతంగా రావడం శుభ పరిణామం అన్నారు. ప్రస్తుతం నిధులు కొరత ఉన్నందున భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని మంత్రి నారాయణ ప్రకటించారు. నగర కమీషనర్ వికాస్ మర్మత్ నేతృత్వంలో భక్తులు తాగునీరు, శానిటేషన్ తదితర సౌకర్యాలను పరిశీలించామన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలాలను పరిశీలించి ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే మరిన్ని ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేసుకోవాలని సూ చించారు. అలాగే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరగ కుండా దర్గా పరిసర ప్రాంతాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రొట్టెల పండుగ పూర్తయిన అనంతరం ఎక్కడి వారు అక్కడికి వెళ్లకుండా చిన్న కాగితం ముక్క కూడా లేకుండా దర్గా ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచి వెళ్లాలన్నారు. ఫుడ్ కోర్టులను నిర్ధేశించిన స్థలాల్లోనే ఏర్పాటు చేయాలని, పోలీసు కంట్రోల్ రూమ్‌లను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ లవన్న, ఏఎస్పీల సౌజన్య, శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసరావు, ఆర్డీఓ మలోల డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, మాజీ మేయర్లు అబ్దుల్ అజీజ్, భానుశ్రీ,అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఈద్గా కమిటీ సభ్యులు పలువురు జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ప్రధానోత్సవం ..పోటెత్తిన జనం





**ఉదయగిరి(దుత్తలూరు), జూన్26, ప్రభాతవార్త** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుత్తలూరు మండలం నెర్రవాడ గ్రామంలో వెలసిన శ్రీ వెంగమాంబ పేరంటాలు, గురవయ్య స్వాముల బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజైన బుధవారం వెంగమాంబ పేరంటాలు, గురవయ్య నాయుడుల కళ్యాణోత్స వా నికి ఆలయ ధర్మకర్తలు, అధికారులు ఆసీనుల య్యా రు. తొలుత వెంగమాంబ దేవతామూర్తుల విగ్రహాలను, ముత్యాల తలంబ్రాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు బాజాభజంత్రీల నడుమ ప్రధాన ఆలయం ఉండి ఆలయ ప్రాగంణంలోనికి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. వెంగమాంబ, గురవయ్య నాయుడుల పుట్టినిల్లయిన వడ్డిపాలెం నుండి పసుపు, కుంకుమను ఊరేగింపుగా దేవస్థానం వద్దకు తీసుకుని వచ్చారు. ఊరేగింపు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పసుపు, కుంకుమ వాహనాలకు పూజలు చేశారు. చిత్తూరు, గురజాల ఎమ్మెల్యేలు జగన్‌మోహన్‌రావు, యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి పొన్నెబోయిన చంచల్‌బాబు యాదవ్, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసులురెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో ఉషశ్రీ, మాజీ చైర్మన్ పచ్చవ కరుణాకర్‌బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

**అంబరాన్నంటిన ప్రధానోత్సవం....** వెంగమాంబ పేరంటాలు ప్రధానోత్సవం బుధవారంరాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. అమ్మవారి పుట్టినిల్లయిన వడ్డిపాలెం నుండి ప్రధానోత్సవం ప్రారంభమై నర్రవాడ వీధుల గుండా కొనసాగింది. భజనలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా చేపట్టారు. శ్రీ వెంగమాంబ పేరంటాలు భక్తులకు విద్యుత్ కాంతులతో దర్వనమిచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**పోటెత్తిన జనం....** మెట్ట ప్రాంత ఆరాద్య దేవ త, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వెంగమాంబ ,సంతానం లేని వారి పాలిట ఇలవేల్పు అయ్యావు. మా మొర ఆలకించమ్మా అంటూ భక్తసందోహంతో మారుమోగింది. బుధవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు. పోలీస్ సిబ్బంది ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ వెంగమాంబ ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం బండ్లుపొంగళ్లు, బండలాగుడు పోటీలు జరగనున్నాయి. బండలాగుడు పోటీలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

# మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ





**సైదాపురం, జూన్ 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని జోగిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నె ల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమక్షంలో మైనింగ్ అనుమతులపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ మాట్లాడుతూ జోగిపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 11ఏ/ 11బిలో ఓపెన్ కాస్ట్ పద్ధతిలో 7.838 హెక్టార్ల విస్తీ ర్ణంలో చేపట్టే క్వార్జ్ షెల్డ్ స్పార్, మైకా–70.736 టన్నుల సంవత్సరానికి సంబంధించిన మైనింగ్ నిర్వహించేందుకు స్టార్ మినరల్స్ వారు ప్రభుత్వ అనుమతుల కొరకు దరఖాస్తు చేయగా ప్రభుత్వ ఆదే శాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిం దని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయా న్ని సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా మైనింగ్ అనుమతులు ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి, మండల తహాశీల్దార్ ప్రవీణ్ కుమార్, డీటీ అనురాధ, ఎస్సై విజయ్‌కు మార్, ఎన్జీవోలు తదితరులు

**మైనింగ్ నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వవద్దు:** సర్వేనెంబరు 11/ఏ, 11/బి మైనింగ్ చేసేందుకు దర ఖాస్తు చేసుకున్న స్టార్ మినరల్ వారికి మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని జోగిపల్లి గ్రామానికి చెం దిన టీడీపీ నాయకుడు మేకల కృష్ణమనాయుడు గ్రామ ఉప సర్పంచ్ గజేంద్ర తదితరులు అధికా రులను కోరారు. ఈ మైనింగ్ వలన ఈ ప్రాంతంలో కాలుష్యం అధికంగా ఉంటుందని వారు తెలిపారు. కృష్ణమ్మ నాయుడు మాట్లాడుతూ ఈ సర్వే నెంబ ర్లలో తెలుగుగంగ కాలువ నుంచి సైదాపురం చెరు వుకు నీరు సప్లై ఛానెల్‌ను రైతులు స్వయంగా సొం త డబ్బులతో తయారు చేసుకోవడం జరిగిందని, దీంతో సుమారు 7 గ్రామాలకు తాగు నీరు, సాగు నీరు అందుతుందని, కానీ ఈ కాలువను పూర్తిగా తవ్వేశారని దీంతో నీటి సరఫరా ఆగిపోయిందని తెలిపారు. అంతే కాకుండా స్టార్‌మిన రల్స్ మైనింగ్ లీజు దరఖాస్తు చేసుకుంది సర్వే నెంబరు 11లో అయితే వీళ్లు ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబరు 12లో అక్రమంగా క్వార్జ్ 8ఖనిజాన్ని వెలికి తీశారని, దీంతో స్థానికులు అడ్డుకోవడంతో ఆపారని, వీరికి మైనింగ్ పరిమిషన్ రాకముందే ఈ ప్రాం తంలో అక్రమ మైనింగ్ చేశారని అందువలన ప్రభు త్వ అనుమతులు ఇవ్వవద్దని తెలిపారు. వైస్ సర్పంచ్ గజేంద్ర మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో అనుమతులు రాకముందే అక్రమ మైనింగ్ చేశారని, ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, కొన్ని వేల టన్నులు క్వార్జ్ ఖని జాన్ని అక్రమంగా స్టార్ మినరల్స్ వారు తరలించారని తెలిపారు. కొన్నిసందర్భాల్లో అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఈ మైన్‌కు పర్మిషన్ ఇవ్వడంవలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఉంటాయని ,అందుచేత ప్రభుత్వ అనుమతులు ఇవ్వవద్దని గజేంద్ర జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## దేశమంతా నెల్లూరు వైపు చూసేలా రొట్టెల పండుగ జరగాలి



**నెల్లూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా, స్వర్ణాల చెరువు ప్రాంగణంలో రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ స్థానిక శాసనసభ్యులు కోటంరెడినడ శ్రీధర్‌రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు చేపట్టనున్న ఏర్పాట్లను ప్రజాప్రతినిధులకు నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ వివరించారు. జూలై 17 నుంచి రొట్టెల పండుగ ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ పండుగ ఇప్పటికే రాష్ట్ర పండుగ ప్రఖ్యాతిగాంచి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచే కాక దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన వారితో పాటు విదేశాల నుంచి కూడా భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో హాజరై కోర్కెలు తీరిన వారు రొట్టెలు వదలడం, కోర్కెలు కోరేవారు రొట్టెలను పట్టుకోవడం జరుగుతుంది. అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తులు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం, రద్దీని తట్టుకునేందుకు తీసుకోవాల్సి న ముందస్తు చర్యలపై ఈ సమావేశంలో చర్చ నిర్వహించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక నెల్లూరు రొట్టెల పండుగ అని, రొట్టెల పండుగకు సుమారు 400 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్నారు. రొట్టెల పండుగకు పోలీసులు ప్రత్యేక చొరువ తీసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, పారిశుద్యం, తాగునీరు, పార్కింగ్, విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు, తాత్కాలిక డిస్పెన్సరీ, ఫైర్ ఏర్పాట్లలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దర్గాకు టెండర్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని దర్గా అభివృద్ధికి ఇచ్చేలా ఆర్థిక శాఖ అధికారులతో చర్చిస్తున్నామని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమావేశంలో మాట్లాడుతూ దేశమంతా నెల్లూరు వైపు చూసేలా రొట్టెల పండుగను నిర్వహించాలని, రొట్టెల పండుగ, నిర్వహణకు అధికారులు మాస్టర్ ప్లాన్ సిద్దం చేయాలని, జిల్లాలో ఉన్న అన్ని దర్గాలు, మసీదుల వద్ద పారిశుద్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులందరూ విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా సమిష్టి కృషితో పని చేసి రొట్టెల పండుగను విజయవంతం చేయాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బారాషహీద్ దర్గా ఆధ్యాత్మిక ప్రదేశం అని అధికారులందరూ ఈద్గా కమిటీ సూచనలను పరిగణలోకి తీసుకుని ఏర్పాట్లు చేయాలని కోరారు. దర్గా ప్రాంగణంలో ఐదు పూట్ల నమాజులు చేసుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, దర్గా పరిసరాల్లో ఎటువంటి రాజకీయ ప్లెక్సీలు ఏర్పాటు చేయరాదని చేస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులు తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ లవన్న, ఏఎస్పీల సౌజన్య, శ్రీనివాసులురెడినడ, శ్రీనివాసరావు, ఆర్డీఓ మలోల డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్లు అబ్దుల్ అజీజ్, భానుశ్రీ, అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్తానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఈద్గా కమిటీ సభ్యులు పలువురు జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరులో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫోటోలు ఆవిష్కరణ



**అల్లూరు, జూన్ 26 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిల ఫోటోలను ఎంపిడివో జ్యోతికి అందజేసి ఆఫీసు కార్యాలయంలో ఫోటోలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు కార్తీక్‌శర్మలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, శాసనసభ్యులు వెంకట కృష్ణారెడ్డిల ఫోటోలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించడం సంతోషంగా వుందన్నారు. రాబోవు రోజులలో ప్రజలకు మంచి చేసే విధంగా ప్రభుత్వ పరిపాలన వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఊటు శ్రీకాంత్‌రెడ్డి, రుద్రయ్య, ఎందేటి హరికృష్ణ, ఆట తిరుమల, బిట్రగుంట వెంకట చైతన్యరెడ్డి, తోట శ్రీహరి, అంబటి రాజేంద్ర, ముంతా రమేష్, కాళహస్తి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ ఆంజనేయస్వామి గుడికి నిత్యం 117 రూపాయలు విరాళం



**కందుకూరు,జూన్ 26,ప్రభాతవార్త :** కందుకూరుకు చెందిన శ్రీలక్ష్మీ వాచ్ మొబైల్స్ యజమాని చక్కా చెన్న చెన్నకేశవులు చెమిడిదపాడు వద్ద ర్మాణం లో ఉన్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి నిత్యం 117రూపాయల విరాళం అందిస్తున్నారు.ఇప్పటి వరకు 83రోజులుగా ఆయన ఈ విరాళం ట్రస్ట్ అధ్యక్షుడుకు అందజేస్తున్నారు.తాను విరాళం అందించడమే కాకుండా ఆలయ నిర్మాణానికి అందరితో విరాళాలు ఇచ్చేలా చూస్తున్నారు.నిత్యం ఇస్తున్న విరాళం మొత్తం 54 అడుగుల విరాట్ విగ్రహ నిర్మాణానికి ఖర్చు చేయాలని ట్రస్ట్ అధ్యక్షుడు ఎ,వి హనుమంతరావును కోరారు.

## కల్మషం లేని వ్యక్తి కిలారి



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం :** గ్రంథాలయ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిలారి వెంకటస్వామి నాయుడు శివైక్యం చెందగా నెల్లూరు బివి నగర్‌లోని వారి నివాసంలో, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వవెంకటేశ్వర రెడ్డి, ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి, తదనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఆయన కల్మషం లేని వ్యక్తి నెల్లూరు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా ఉన్న సమయంలో, నేను అడిగిన వెంటనే కోవూరు లైబ్రరీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతోనే కోవూరు లైబ్రరీ భవన నిర్మాణం చేయడం జరిగింది. వారి మృతితో ఒక మంచి వ్యక్తిని కల్పోయాం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులను మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి మృతికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము.

## టిడిపి మండల అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డిని సన్మానించిన బ్రహ్మదేవం నాయకులు



**ముత్తుకూరు,జూన్26,ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి భారీ మెజార్టీ సాధించేందుకు కీలక పాత్ర వహించిన మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించినట్లు దాసరి శివప్రసాద్ అన్నారు.బుధవారం పంటపాలెంలోని ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు టిడిపి,జనసేన,బిజేపి అందరినీ కలుపుకుని వారందరి సహకారంతో సోమిరెడ్డికి ముత్తుకూరు మండలంలో మెజార్టీకి కృషి చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు ఆలిముత్తు,మేకల శివ,ఎస్‌కె షబ్బీర్,ఉప్పల సుధీర్,బాలరాజు, భద్రీనాథ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సౌజన్య



నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి నివాసంలో జిల్లా అదనపు ఎస్పి సౌజన్య మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకటస్వామికి నివాళులు అర్పించిన ధర్మవరం



నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం నగరంలోని భక్తవత్సల నగర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు పార్థివ దేహానికి ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు మాజీ టిడిపి నగరాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పూలమాలలు వేసి ఘనంగా ని వాళులు అర్పించారు. ధర్మవరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు కిలారి వెంకటస్వామిని కొనియాడారు. ఆయన లేని లోటు టిడిపికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో 108 కోట్ల శ్రీరామనామ జపం,కోటి హనుమాన్ చాలీసా కార్యక్రమం



**కందుకూరు,జూన్ 26,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడిదపాడు బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీరామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీపంచముఖ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రానికి కేంద్ర బిందువు కానుంది.ఆలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులతో పాటు,108 కోట్ల శ్రీరామనామజపం తో పాటు,కోటి హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞంలో బాగంగా 2022 నుంచి ప్రతి ఆదివారం ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం భక్తుల కోరిక మేరకు వారి ఇంటికివెళ్ళి ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా చేయడం గమనార్హం.23వ తేదికి 108 ఆదివారాలు పూర్తి అయిన క్రమంలోఆలయం వద్ద 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు 108 కోట్ల శ్రీరామనామ జపం 22కోట్ల 30లక్షలా 30వేల623 సార్లు,కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో బాగంగా ఇప్పటి వరకు 53లక్షలా 57వేల526సార్లు పారాయణం చేసినట్లు, బుద్దాంలో ఉన్నశ్రీరామశరణ్ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అన్నదానం చిదంబర శాస్త్రిగారి మంగళ శాసనాలతో హనుమాన్ దీక్షా గురుస్వామి హనుమత్ ప్రసాదు ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు తెలిపారు.అయోధ్య బాలరాముని విగ్రహం ప్రతిష్ట కుయంత్ర సమర్పకులు శ్రీఅన్నదానం చిదంబరశాస్త్రి చెమిడిదపాడు లో నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టకు యంత్రం సమర్పణచేయనున్నట్లు హనుమంతరావు తెలిపారు.ఈ క్రమంలో ఆలయ నిర్మాణం శ్రీరామ నామ ఇటుకలతో చేయాలని గొల్ల పద్మావతి సూచన మేరకు శ్రీరామనామ ఇటుకలతో ఆలయ నిర్మాణం చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది.ఈ నేపద్యంలో శ్రీరామనామ స్మరణ చేస్తూ ఇటుకలపై శ్రీరామ నామం వ్రాయడానికి భక్తుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని ట్రస్ట్ తెలిపింది.ముందుగా గుడ్లూరు నుంచి వాసవి సిస్టర్స్ 2వేల ఇటుకలను గుడినిర్మాణానికి సమర్పించారు. అనంతరం కందుకూరు పామూరు రోడ్డులోని శ్రీరామాలయం వద్ద స్థానిక వాసవి సిస్టర్స్600 ఇటుకలకు,వాసవినగర్‌లో వాసవి సిస్టర్స్650 ఇటుకలకు, కందుకూరు పెద్దబజారులో ఉన్న శ్రీకోదండరామాలయంలో స్థానిక వాసవి సిస్టర్స్ ఆధ్వర్యంలో 2వేల ఇటుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బుదవారం గుడి వద్దకు చేర్చారు. కావలి, నెల్లూరు, ప్రాంతాల నుంచి కూడా శ్రీరామ నామ ఇటుకల ను సమర్పించడానికి భక్తులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. భక్తులు శ్రీరామజయ రామ జయజయ రామ అంటూ శ్రీరామనామంతో ఆలయ నిర్మాణానికి ఇటుకలను సమర్పిస్తున్నారని వారికి ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు తెలిపారు.భవిష్యత్తులో ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా దీక్షాపరులకు అనుకూలంగా ఉండేలా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు

**ఉలవపాడు, జూన్ 26, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో వాతావరణంలో వస్తున్న మార్పులతో మండలంలోని పలు నరగామాల్లో జ్వరాలు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రతల్లో తేడాలతో ప్రజలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు పలు గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. రోడ్లపైనే మురికి నీరు నిలబడటంతో దోమలు వృద్ది చెందుతున్నాయి. గ్రామ స్థాయి అధికారులు, వైద్యశాఖ సిబ్బంది ముందు నుండే జాగ్రత్త పడి జ్వరాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సీజనల్ వ్యాధులు ఇవే గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో రోడ్లపైనే మురికినీరు నిలుస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉంది, తలనొప్పి గొంతు నొప్పి, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విషజ్వరాలు, డెంగ్యూ బోధకాలు వంటివి ప్రబలే అవకాశాలు ఉన్నాయి. జ్వరం మనిషి సాధారణ శరీర ఉష్ణోగ్రత 98.6 డిగ్రీలుగా ఉంటుంది. 100 డిగ్రీలు ఉంటే స్వల్పంగాను, 102 డిగ్రీలు లోపు ఉంటే సాధారణ జ్వరంగాను, 104 డిగ్రీలు దాటితే ప్రమాదకరమైన జ్వరంగాను పరిగణించాలి. డెంగ్యూ లక్షణాలు మనిషికి 104 డిగ్రీలు జ్వరం వస్తే తలనొప్పి, కడుపు నొప్పి, కీళ్ల నొప్పి, కండరాల నొప్పులు, చర్మంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి. జ్వరం 105 డిగ్రీలకు చేరుకుంటే రోగి కోమాలోకి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

**విష జ్వరాలు :** ఒళ్లు నొప్పులు, జలుబు, తుమ్ములతో జ్వరం వస్తుంది. వారం రోజుల పాటు జ్వరం తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. తలనొప్పి, చలి, నీరసం విష జ్వరాల ప్రధాన లక్షణం, మలేరియా వ్యాధికి ముందు జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. సాయంత్రం కాగానే జ్వరం తగ్గుతుంది. విపరీతంగా చలి, వణుకు వస్తాయి. చేతులు, కాళ్ళు తిమ్మిర్లుగా ఉంటాయి. వాంతులు, విరేచనాలు అవుతూ ఆకలి సరిగా ఉండదు. మనిషి పూర్తిగా నీరసిస్తాడు. దోమలను అరికట్టే విధానం ఇళ్ళలోని మంచినీటి తొట్లలో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈగలు, దోమలు ముసరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమ తెరలను తప్పనిసరిగా ఉపయోగించాలి. గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా, లార్వా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి రోగాలు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి, కాచివడపోసిన నీటిని తీసుకోవాలి. రోడ్డు పక్కన అమేనమ తినుబండారాలు తినకూడదు. రోజు జ్వరం వచ్చి తగ్గుతుంటే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ఐశ్వర్య తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయిన టిడిపి ఎంపిలు



నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం ప్రధాని నరేంద్ర మోడీతో టిడిపి ఎంపిలు, కేంద్ర మంత్రులు ప్రత్యేకంగా భేటీఅయ్యారు. బుధవారం జరిగిన ఈ భేటిలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఎంపిలతో ప్రధాని మోడి చర్చించారు. పార్ల మెంటు సమావేశాలు జరుగుతున్న తీరు, లోక్ సభ స్పీకర్ ఎన్నికపై వారు మాట్లాడారు. భేటి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి టిడిపి ఎంపిలు, కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపిలు వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించి శాలువాతో సత్కరించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఎంపిలతో ప్రధాని మోడీ చర్చించారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న తీరు, లోక్ సభ స్పీకర్ ఎన్నికైన వారు మాట్లాడారు. బేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి టిడిపి ఎంపిలు, కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపిలు వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించి శాలువాతో సత్కరించారు.

## ఆనంని కలిసిన ఏపిజేఏసి జిల్లా నాయకులు



నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఏపిజేఏసి నెల్లూరు జిల్లా శాఖ ఉద్యోగ సంఘం నాయకులు బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ సంఘ నాయకులు ఆనం రామనారాయణ రెడ్డికి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్పందించిన ఆనం రాష్ట్రంలో ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఐదేళ్ల తర్వాత రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కిందని, ఉద్యోగులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆనం భరోసా ఇచ్చారు.

## సేవాసదనంను సందర్శించిన ఐసీడీఎస్ పీడీ హేన సుజన్



**నెల్లూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నెల్లూరులోని గాంధీ నగర్లోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా ప్రాంగణం, సేవాసదనం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారాణి బి.హేన సుజన్ బుధవారం సందర్శించారు. సేవాసదనం నందు ఉన్న మహిళలకు అందుతున్న సౌకర్యాలు పట్ల, వారి స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సేవాసదనంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సేవాసదనంలోని మహిళలందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. కట్టెల పోయ్యి మీద వంట పనులు చేయడానికి పీడీ గమనించి వంట గ్యాస్ ప్రభుత్వం నుంచి సరఫరా ఉంది కదా వంట గ్యాస్ ఎందుకు ఉపయోగించడం లేదని, అత్యవసర పరిస్థితుల్లో మినహా కట్టెల పొయ్యి వాడవద్దని వంట గ్యాస్ ఉపయోగించుకోవాలని అక్కడ సిబ్బం దికి ఆదేశించారు. ఇప్పుడు మెనూ ఎలా పెడుతున్నారు, మెనూ ఫాలో అవుతున్నారా లేదా అనే విషయంపై ఆమె ఆరా తీశారు. వానా కాలం ప్రారంభం అయిందని, కావున సీజనల్‌గా వచ్చే టైఫాయిడ్, మలేరియా,డెంగు తదితర జ్వరాల నుండి ముందస్తు చర్యలతో సిద్దంగా ఉండాలని తరచూ వైద్యులు, వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి శుక్రవారం తప్పకుండా డ్రేడే పాటించాలని ఆమె కోరారు. మహిళా ప్రాంగణంలో సిబ్బందితో సమీక్షసమావేశం నిర్వహించారు.మహిళా ప్రాంగణ సిబ్బంది మాధవి, స్రవంతి, పాల్గొన్నారు.

## డయేరియా ప్రభలకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో ఎంపిడివో సమీక్ష



**అల్లూరు, జూన్ 26 ప్రభాతవార్త :** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డయేరియా వ్యాధి ప్రభలకుండా ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ వెంకటేశ్వర్లు, ఎంపిడివో జ్యోతి,ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రంగస్వామిలు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డయేరియా ప్రభలకుండా మండలంలో తాగునీరు సరఫరా చేసేటప్పుడు ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపర్చాలని, క్లోరినేషన్ చేస్తూ పైపుల లీకేజిని అరికట్టాలని ఆదేశించారు. వాటర్ సరఫరా చేసే కేంద్రం వద్ద చెట్లను తొలగించాలన్నారు. తాగునీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మండలంలోని వాటర్ ప్లాంట్లను అధికారులు పరిశీలించాలన్నారు. ప్రజలకు తాగునీరు అందించడంలో రాజీ పడకూడదని చెప్పారు. డయేరియా వ్యాధి ప్రభలకుండా వుండేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నిషేధిత మత్తు పదార్ధాల జోలికి వెళితే తాట తీస్తాం !




**కావలి, జూన్ 26 ప్రభాతవార్త** నిషేధిత మత్తు పదార్ధాల జోలికి వెళితే తాట తీస్తామని కావలి డిఎస్పీ వెంకట రమణ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాలు వద్దు...జీవితమే ముద్దు అనే కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ప్రపంచ మత్తు పదార్ధాల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కావలి డిఎస్పీ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన అవగాహన కల్పించారు. గంజాయి, తదితర మత్తు పదార్ధాలకు బానిసలైతే జీవితం అంధకారమవుతుందని డిఎస్పీ హెచ్చరించారు. బంగారు లాంటి భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దన్నారు. మత్తు పదార్ధాలు కేవలం సేవించిన వారినే కాకుండా యావత్ కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను అధిరోహించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. కావలి పట్టణంలో మాధక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో అరికడతామని చెప్పారు. మాధక ద్రవ్యాలపై ప్రత్యేక పోలీస్ నిఘా వుంటుందన్నారు. ఈ ర్యాలీలో కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లూరులో అగ్ని ప్రమాదం

**నెల్లూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త** నగరంలోని కనకమహల్ వద్ద నున్న ఓ దుకాణంలో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణంలోని రెండవ అంతస్తులో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి దుకాణంలోని మోటార్ల సొల్యూషన్, ఇతర పైపు సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్ని మాపక శాఖ అధికారులకు సమాచారం అందడంతో వారు హుటాహుటీన అక్కడకు చేరుకొని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో సుమారు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు దుకాణదారులు తెలియజేశారు.

## డెంగ్యూ వ్యాధి దరిచేరకుండా అందరు అప్రమత్తంగా ఉండాలి



**కావలి, జూన్ 26 ప్రభాతవార్త** డెంగ్యూ వ్యాధి దరిచేరకుండా వుండేందుకు వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కొబ్బరి బొండాల అమ్మకపు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని నిర్మూలించేందుకు కొబ్బరి బొండాల వ్యాపారస్తులు తగిన సూచనలు పాటించాలన్నారు. కొబ్బరి బొండాలు తాగి పడేసినటువంటి వాటిల్లో నీరు నిల్వకుండా కొబ్బరి బొండాలను నాలుగు ముక్కలుగా చేసి పురపాలక సంఘ చెత్తను సేకరించే ట్రాక్టర్‌కు అందజేయాలన్నారు. మున్సిపల్ అధికారుల ఆదేశాలను పాటించకపోతే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, జూన్ 26, ప్రభాతవార్త** : కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భుదవారం సచివాలయంలో పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**నెల్లూరు, జూన్26 ప్రభాతవార్త-విద్య** బుధవారం నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో ఆ విద్యాసంస్థల అధినేత, రెడ్‌క్రాస్ చైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థ డైరెక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని భారీ కేక్‌ను కట్‌చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యాసంస్థల అధినేతగా, రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పేదలకు చంద్రశేఖర్‌రెడ్డి చేసిన సేవలు స్పూర్తిదాయకరమని కొనియాడారు. ఆయన నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. డీన్స్ సుధారాణి, రామాంజనేయులు రెడ్డి, ప్రిన్సిపాల్స్ నాగయ్య, జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాపించకుండా చర్యలు చేపట్టిన కమిషనర్



కావలి, జూన్ 26 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) ఆదేశాల మేరకు కావలి మున్సిపాల్టీ పరిధిలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పట్టణంలోని వ్యర్ధాలను, ముళ్ళ చెట్లను తొలగించి పరిశుభ్రతకు జెసిబితో చర్యలు చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధు లైన డెంగ్యూ, మలేరియా, డయేరియా ప్రభలుతున్న దృష్ట్యా ముందస్తుగా వ్యాధులను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సచివాలయాలకు సంబంధించిన ఎఎన్‌యంలు, సిబ్బంది, ఎమినిటీస్ సెక్రటరీలు, శానిటేషన్ కార్యదర్శులు తగిన ఆదేశాలు అందజేయడం జరిగిందన్నారు. వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని చెప్పాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ వాటర్‌ను ప్రతి రోజు సంబంధిత అధికారి విధిగా పరిశీలిం చాలన్నారు. అలాగే పట్టణంలో విచ్చలవిడిగా చోటుచేసుకున్న ప్రైవేట్ వాటర్ ప్లాంట్ నుండి పంపిణీ చేస్తున్న నీటిని కూడా పరిశీలించాలని సచివాలయ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు.

## డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన రవికుమార్



నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం విఎల్ డయాగ్నస్టిక్ సెంటర్‌ని రిచ్ చిన్న పిల్లల హాస్పిటల్ అధినేత డాక్టర్ రవికుమార్ ప్రారంభించారు. బుధవారం నగరంలోని పొగతోటలో ఉన్న రిచ్ చిన్నపిల్లల ఆసుపత్రి పక్కన ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెనాలి రావికుమార్ మాట్లాడుతూ డయాగ్నస్టిక్ సెంటర్ అంటేనే వ్యాధి నిర్ధారణ చేసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాతే రోగికి మంచి వైద్యాన్ని అందించగలరని ఆయన తెలియజేశారు. రక్త పరీక్ష డిజిటల్ ఎక్సరే స్కానింగ్ సిటీ స్కాన్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు రోగులకు ఇతర డయాగ్నస్టిక్ సెంటర్లకు తీసుకెళ్లాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తమ ఆసుపత్రికి అందుబాటులో ఈ దయాగ్నస్టిక్స్ సెంటర్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా రోగికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకే చోట అన్ని వైద్య పరీక్షలు చేయవచ్చు అన్నారు. ఒకే చోట అన్ని పరీక్షలు చేయించే అవకాశం ఉండడం వల్ల రోగికి ఎలాంటి ఇబ్బందులు కలగవన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రవికుమార్ కోరారు. అనంతరం ఎస్బిఐ రీజనల్ మేనేజర్ ఎన్. శ్రీనివాస రావు మాట్లాడుతూ రిచ్ హాస్పిటల్ అధినేత రవికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ దయాగ్నస్టిక్స్ సెంటర్ రోగులకు మెరుగైన సేవలను అందించాలని సేవలను ఆయన సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో రిచ్ హాస్పిటల్ వైద్యులు వేల్పుల భాస్కర్ , పిఆర్ఓ ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకాంతసేవలో ఆత్మారామస్వామి వారు



సంగం జూన్ 27 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో శ్రీసీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు ఏకాంత సేవలో దర్శనమిచ్చారు. స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. మేళతాళాల నడుమస్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు పచ్చిపాల రమణారెడ్డి అండ్ సన్స్ వ్యవహారించారు.

## సంగంలో అక్రమ ఇసుక త్వకాలపై దాడులు



సంగం జూన్ 26 ప్రభాతవార్త సంగం ఇసుకరీచ్‌లో రాత్రులు ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. సెబ్ సిఐ యశోదర, ఎస్ఐ నాగార్జునరెడ్డి ఈ దాడులు నిర్వహించారు. ఒక జెసిబి ,టిప్పర్ సీజ్ చేశారు. మండలంలో ఎక్కడ ఇసుక రీచ్‌లకు అనుమతులు లేవని అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్ధరాత్రి సమయంలో యదేచ్చగా ఇసుక తవ్వకాలు చేస్తున్న వారిపై అదికారులు ఒక్కసారి కన్నెర చేశారు. అదుపులోకి తీసుకున్న వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ఈద్గా కమిటీ సభ్యుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలి



**నెల్లూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త** రొట్టెల పండుగ నిర్వహణలో ఈద్గా కమిటీ సభ్యుల సూచనలను పరిగణలోకి తీసుకుని ఏర్పాట్లు చేపట్టాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధికారులకు సూచించారు. జూలై నెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో మంత్రులు రామ నారాయణరెడ్డి, నారాయణ, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతగాంచిన నెల్లూరు రొట్టెల పండుగను అంగరంగ వైభవంగా, సర్వాంగ సుందరంగా నిర్వహించేందుకు అన్ని ఏరానపట్లు సమర్ధవంతంగా చేపట్టాలని పేర్కొన్నారు. దర్గా ప్రాంగణంలో భక్తులు ఐదు పూటల ప్రార్ధనలు చేసుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అదికారులకు సూచించారు. దర్గా పరిసరాల్లో ఎటువంటి రాజకీయ పరమైన ప్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని, ఎవరైనా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. తొలుత మున్సిపల్ కమీషనర్ వికాస్, ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ రొట్టెల పండుగకు చేపడుతున్న ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. గత సంవత్సరం కంటే మిన్నగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం దర్గా ఆవరణలో ఘాట్ పరిసర ప్రాంతాలను ప్రజాప్రతినిధులు , అధికారులు పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ లవన్న, ఏఎస్పీల సౌజన్య, శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసరావు, ఆర్డీఓ మలోల, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్లు అబ్దుల్ అజీజ్, భానుశ్రీ, అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఈద్గా కమిటీ సభ్యులు , పలువురు జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిని రక్షించుకుందాం



**ఉదయగిరి, జూన్26, ప్రభాతవార్త** ప్రభుత్వ బడిని రక్షించుకుందాం పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం అనే కరపత్రాలను అందరికి అందించే కార్యక్రమాన్ని యుటిఎఫ్ ఉదయగిరి మండలశాఖ, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది. యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపైన్‌లో భాగంగా పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మీనిగా ఫణిరాజు మాట్లాడుతూ బడి అంటే చుట్టూ ఉన్న సమాజం అని, అమ్మ ప్రేమ నాన్న భరోసా కలగలిసిన ఆటపాటల చదువులు ఒడి ప్రభుత్వ బడి అని తెలిపారు. ప్రభుత్వ బడిలో నైతిక విలువలు, చదువు, సంస్కారం, దేశభక్తి, సమానత్వ భావనలు ఏర్పడేలా విద్యాబుద్ధులు నేర్పించబడతాయని అటువంటి బడిని ఉపాధ్యాయులు కాపాడుకుని సమాజాభివృద్ధికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, ప్రభుత్వ బడిలోని సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించిఊడి బడిని ఉన్నతమైన స్థితికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కామన్ స్కూల్ ద్వారా మాత్రమే చదువుతోపాటు కష్టసుఖాల్లో తోడుండే గుణం, మంచి మిత్రులను పొందడం, నీతి, నిజాయితీగా మోసంచ చేయకుండా గౌరవంగా ఎలా బ్రతకాలనే నేర్పరితనం అబ్బుతాయని, ధనిక, పేద, కుల, మత బేధాలు లేని బడి ప్రభుత్వ బడి అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ బడిలో చదివే తల్లిదండ్రులందరికీ నమ్మకం, విశ్వాసం కలిగించే విధంగా తెలుగు, ఇంగ్లీష్ మీడయం రెండు భాషల్లో చదవడం, రాయడం, మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుర్గా ప్రసాద్, రామకీష్ణ, ప్రద్మనాభరెడ్డి, చెన్నకృష్ణయ్య, ఖాధర్‌భాషా, రవి, సారధి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో మహారాష్ట్రకు చెందిన కిడ్నాపర్ అరెస్ట్



**అనుమసముద్రంపేట, జూన్26, ప్రభాతవార్త** : ఏఎస్‌పేటలో మహారాష్ట్రకు చెందిన షేక్ జాహిబ్ అనే యువకుడిని బుధవారం స్థానిక పోలీసులు అరెస్ట్‌చేశారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నాలుగు నెలల క్రితం ఏఎస్‌పేట దర్గావద్దకు వచ్చిన మహారాష్ట్రకు చెందిన యువకుడు మహా రాష్ట్రకు చెందిన సానియా బేగ్(17) అనే బాలికను కిడ్నాప్ చేసి తీసుకువచ్చి ఉన్నాడు. ఆరోగ్యం బాగా లేదని ఇక్కడే ఉన్న యువకుడి ఆచూకీ మహా రాష్ట్రకు చెందిన పోలీసులు వచ్చారు. ఇక్కడ ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి పోలీసుల సహకారంతో ఇక్కడ అమ్మాయిని కిడ్నాప్ చేసి తెచ్చినట్లు తెలిపి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. కిడ్నాప్ గురైన అమ్మాయిని రక్షిం చి అమె తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## కిలారి మృతి బాధాకరం



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటస్వామి నాయుడు మృతి ఎంతో బాధాకరమని పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విచారం వ్యక్తం చేశారు. టిడిపిలో ఎంతో క్రియాశీలకంగా పని చేశారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కిలారి వెంకట స్వామి నాయుడు లేని లోటు టిడిపికి తీరనిదన్నారు. ఆయన మృతి విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భరోసా ఇచ్చారు. ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## కిలారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మంత్రి రామనారాయణ రెడ్డి



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు మంగళవారం రాత్రి గుండెపోటుతో కన్ను మూశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కిలారి వెంకటస్వామి నాయుడు నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## కిలారికి నివాళులు అర్పించిన పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కిలారి వెంకట స్వామి నాయుడు పార్థివదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ స్నేహశీలి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు అయినటువంటి కిలారి వెంకటస్వామి నాయుడుని కోల్పోవడం చాలా బాధాకరం. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి అలాగే నెల్లూరు జిల్లా ప్రజలకు ఒక తీరని లోటుగా మిగిలిపోతుంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని అటువంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం నన్ను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. అలాగే ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట 9వ డివిజన్ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## కిలారికి అజీజ్ నివాళి



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు నివాసంలో బుధవారం ఆయన పార్థివ దేహానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కిలారి మరణం టిడిపికి తీరని లోటని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారికుటుంబ సభ్యుల్లో భగవంతుడు దైర్యం నింపాలని ఆకాంక్షించారు.

## వెంకటస్వామికి నివాళులు అర్పించిన సోమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త – వైద్యం** నగరంలో భక్తవత్సల నగర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు పార్థివదేహానికి, ఆయన నివాసంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలీస్ సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు కిలారి వెంకటస్వామిని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు.

## మంత్రి ఆనంను కలిసిన అల్లంపాటి పెంచలరెడ్డి



**చేజర్ల జూన్ 26 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకులు అల్లంపాటి పెంచలరెడ్డి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాశంలో పెంచలరెడ్డి కలిసి శాలువాలతో సత్కరించి పూలబొక్కెలు అందజేశారు. అంతే కాకుండా వెంకటేశ్వర్లు చిత్రపటాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఉన్నారు.

## కుదవ,బంగారు అసోసియేషన్లకు ఎంపికైన అధ్యక్షులు



**కావలి, జూన్ 26 ప్రభాతవార్త** కావలి పట్టణ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొగళ్ళపల్లి రాజా, కుదవ వ్యాపార సంఘం అధ్యక్షులుగా కోట రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కావలి పట్టణ కొత్తబజారులోని రామానుజాకూటం హాలులో జరిగిన కుదవ, బంగారు అసోసియేషన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారిద్దరిని ఆయా అసోసియేషన్లకు సంబంధించిన బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కావలిలో ఇప్పటి వరకు పని చేసిన అధ్యక్షులు రాజీనామా చేశారు. దీంతో బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొగళ్ళపల్లి రాజా, కుదవ సంఘం అధ్యక్షులుగా కోట రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ప్రముఖులు, వివిధ సంఘాల బాధ్యులు వారికి అభినందనలు తెలిపారు. త్వరలో ఈ నూతన కమిటీల్ని పూర్తి స్థాయిలో ప్రకటిస్తామని వారు తెలిపారు.

## అక్రమ మైనింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు



**సైదాపురం, జూన్ 2, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ మైనింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ హెచ్చరించారు. మండల పరిధిలోని జోగిపల్లి పంచాయతీ పరిధిలో ఓ మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కొంత మంది స్థానికులు మండలంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ నిర్వహించారని ఆయన దృష్టికి తీసుకుని రాగా వెంటనే ఆయన స్పందించి మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పట్టా భూముల్లో ఖనిజాన్ని వెలికి తీస్తే చర్యలు తప్పవని తెలిపారు. రెవెన్యూ అదికారులు గ్రామ స్థాయిలో అక్రమ మైనింగ్‌పై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, డీఎస్పీ కోటా రెడ్డి, డీపీ అనురాధ తదితరులు ఉన్నారు.